నేడు బచ్చన్నపేటలో బీఆర్ఎస్ కృతజ్ఞతా సభ

హాజరు కానున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేట, జనవరి 9 : మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్స్‌లో బీఆర్ఎస్ ఆధ్వ ర్యంలో బుధవారం కృతజ్ఞతా సభ నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన గామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపేందుకు సభ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతారని వివరించారు. కార్యక్రమానికి రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, పీఏ సీఎస్ చైర్మన్ పూర్ణచందర్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు హాజ రవుతారని పేర్కొన్నారు.

6వ తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

బచ్చన్నపేట, జనవరి 9 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి తెలిపారు. ప్రస్తుతం100సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపా టు ఆంగ్లంలో బోధన, ఆట స్థలం, సైన్స్‌ల్యాబ్, కంప్యూటర్ సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు. ప్రతి ఏడాది టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. దరఖాస్తులు ఈ నెల 12నుంచి ఫిబ్రవరి 22వరకు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వ హిస్తామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మహాదేవస్వామివారికి తీర్థ ప్రసాదాలు సమర్పిస్తున్న భక్తులు

ఘనంగా మహాదేవస్వామి ఆలయ వార్షికోత్సవం

రఘునాథపల్లి, జనవరి 9 : మండల కేంద్రంలోని మహాదేవస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శివనామ స్మరణతో మార్మోగింది. ఈ సంద ర్భంగా భక్తులు గణపతిపూజ, మండవ దీపారాధన వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్లి ఉపేందర్ దంపతులు స్వామివారి కల్యాణం నిర్వహించి అన్న దానం చేశారు. అర్చకులు పింగ్రిపోలు శ్రీనివాస్‌శర్మ, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి శంకర్‌లింగం, పోకల లింగయ్య, సోమేశ్వర్, కూరెళ్లి వేదకుమార్, వినయ్‌కు మార్, బచ్చు చిరంజీవులు, లగిశెట్టి లింగయ్య, రాజేశ్వర్, రమ, జ్యోతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డిరాజుల రమేశ్

'ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి'

దేవరుప్పుల, జనవరి 9 : ప్రభుత్వ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ అన్నారు. మండలంలోని సీతారాం పురంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఆర్థిక సమా నత్వం రావాలన్నారు. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, ఆరో గ్యానికి ప్రభుత్వాలు ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల వైద్యాధి కారి రవితేజ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కుమారస్వామి, ఐకేపీ సీసీ రామచం ద్రయ్య, ఏఈవో సతీశ్, ఏఎన్ఎం సరిత, బీపీఎం మోహన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
jobs Apply Now!
★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559
NTK-317355

CHANGE OF NAME
I, OGGULA BHADRAIAH (New Name), previously called BHARDRAIAH OGGULA (Old Name), and R/o. H.No. 25-11-329/1, Kazipet Village & Mandal, Hanumakonda Dist. - 506003, T.S., India. and solemnly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME
★I, RAHEEM UNNISA BEGUM R/o. 11-23-1073, Lal Bahadur Nagar, Warangal, TS. Changed my Minor Son name from MOHAMMED ABDUL TALHA RAYYAN to MOHAMMED ABDUL TALHA KHAN
NT-319322

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

VEHICLES FOR SALE
★TS22G 3110 JOHN DEERE 5075 E HARVESTER Madapu Kumara Swamy 2020, గమనిక: ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును. Auction Date: 13-01-2024, Veune: SHRIRAM AUTOMALL INDIA LTD., Cont: Shriram Finanace Limited, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet. 9989809938, 9989313186.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఆన్‌లైన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

- **అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి**
- **జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**

దేవరుప్పులలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య

దేవరుప్పుల, జనవరి 9: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పారదర్శంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో జరుగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రి యను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎలాంటి పొర పాట్లు జరిగినా లబ్ధిదారులు నష్టపోతారని సూచిం చారు. ఎంపీడీవో ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల నుంచి 13,018 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 11,746 దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తయిం దన్నారు. మరో రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకా ధికారులు డీఈవో రాము, ఈఈ హుస్సేన్, తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎమ్మార్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి : కలెక్టర్

పౌరసరఫరాల శాఖకు ఈ నెలఖారులోగా రైస్ మిల్లులు సీఎమ్మార్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ శివలింగయ్య అన్నారు. దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్‌లోని శ్రీ సాయి రైస్ మిల్లును డీఎస్‌వో రోజారాణితో కలిసి మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రైస్‌మిల్లు నుంచి 20 ఏసీకేలు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని పది రోజుల్లో పంపించాలని ఆదేశం చారు. రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవే క్షించి టార్గెట్ పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం మండలంలోని రైస్‌మిల్లర్లతో సమావేశమైన కలెక్టర్ ఈ సీజన్‌లో బియ్యం కోటాను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారుల పర్మిషన్, ఎఫ్‌సీఐ నుంచి లేఖ అందకపోవడంతో తాము బియ్యం రవాణా చేయలేకపోతున్నామని రారైస్ మిల్లర్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై డీటీ దేవానా యక్, శ్రీనివాస్, రైస్ మిల్లర్లు బుక్క సతీశ్, దుగ్గింపూడి కిరణ్‌కుమార్‌రెడ్డి, పల్లా శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్..

లింగాలఘనపురం : ప్రజాపాలనలో వచ్చిన దరఖా స్తుల ఆన్‌లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ పరిశీలించారు. లింగాలఘనపురంలోని ఎంపీ డీవో, వెలుగు కార్యాలయాల్లో జరుగుతున్న డాటా ఎంట్రీని ఆయన మంగళవారం పరిశీలించారు. పింకేశ్ కుమార్ మాట్లాడుతూ గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తు లను కంప్యూటర్లలో నమోదు చేయాలన్నారు. అవసర మైతే మరికొంత మంది ఆపరేటర్లను ఏర్పాటు చేసి గడు వులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్లు లత, శంకర్ ,తహసీ ల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎంపీవో మల్లికార్జున్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

బంగారు పద్మాలతో వేంకటేశ్వరుడికి పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

చిల్పూరు, జనవరి 9 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగ ళవారం అష్టాదశ పాద పద్మారాధన నిర్వహిం చారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారిని అలంకరించి వేదమంత్రాలతో అభిషేకించారు. తిరుపతిలో నిర్వహించినట్లుగా 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పాద పద్మారాధన పూజలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో లక్ష్మీప్రసన్న మాట్లా డుతూ అష్టాదశ పాద పద్మారాధన పూజ ప్రతి మంగళవారం ఉంటుందన్నారు. రూ. 516 చె ల్లించిన వారు పూజలో పాల్గొనవచ్చని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాత, దేవస్థాన మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీమోహన్ చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణ పల్లి ర వీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, కృష్ణ, మహే శ్, మల్లికార్జున్, విశాల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఆకుపూజ

ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

పాలకుర్తి, జ నవరి 9 : మం డల కేంద్రంలోని పాటిమీద కొలు వుదీరిన ఆంజనే యస్వామి ఆల యంలో భక్తులు మంగళవారం ఆ కు పూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా అ ర్చకులు తమల పాకులతో స్వా మివారిని పూ జించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం నిర్వహించి చందనంతో అలంకరించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అర్చకులు అందజేశారు.

'జిల్లా అభివృద్ధికి సహకరించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 9 : జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహ కారం అందించాలని జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు డి మాండ్ చేశారు. మంగళవారం స్థానిక జేఏసీ కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం అధికారం లోకి వచ్చి నెల పూర్తయిన సందర్భంగా పాలకులు స్థానిక సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎంఆర్ఐ, వెంటిలేటర్ యం త్రాలను ఏర్పాటు చేయాల న్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్, కొత్త మున్సిపాలిటీలు ప్రారంభించా లని సూచించారు. ఉద్యమకారుల కేసులను ఎత్తివేయాలన్నారు. పెంబ ర్తిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించా లని కోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వసతులు మెరుగుపర్చ డంతోపాటు నర్సింగ్, ఇంజినీరింగ్, ఐటీఐ, యూనివర్సిటీ పీజీ కాలేజీల పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు తుంగ కౌశిక్, సల్ల మహేశ్, వెంపటి అజయ్, నర్సింగ్, హరీశ్ పాల్గొన్నారు.

శివసాయి కాటన్ ఇండస్ట్రీస్‌పై కేసు నమోదు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : మండలంలోని శివునిపల్లిలోగల శివ సాయి కాటన్ ఇండస్ట్రీస్‌పై కేసు నమోదు చేసినట్లు బాలల పరిరక్షణ స్టేష న్‌ఘన్‌పూర్ డివిజన్ అధికారి బీ ప్రేమకళ తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా మంగళవారం పోలీసులతోపాటు బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శివునిపల్లిలో రిస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. శివసాయి కాటన్ ఇండస్ట్రీస్‌లో బీహార్‌కు చెందిన 18ఏళ్లలోపు ముగ్గురు బాలురతో పనులు చేయిస్తున్నారని వెల్లడైంది. వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చి జఫర్‌గఢ్‌లోని ప్రజాదరణ ఆశ్రమానికి పంపినట్లు ప్రేమకళ తెలిపారు. బాలురను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని వివరించారు. కాటన్ ఇండస్ట్రీస్ యజమాని నంగునూరి మనోహర్‌పై కేసు నమోదు చేశా మని వివరించారు. కార్యక్రమంలో ఎస్సై హరికృష్ణ, పోలీస్ సిబ్బంది దేవ రాజ్, రాజ్‌కుమార్, అరిఫ్ పాల్గొన్నారు.

'యువత అవకాశాలను వినియోగించుకోవాలి'

జనగామరూరల్, జనవరి 9 : చదువుతోపాటు యువత అవకాశాలను వినియోగించుకుని రాణించాలని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరె క్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మై భారత్ వికసిత్ భారత్ అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జిల్లా యువ జన అధికారి చింతల అన్వేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి కళా శాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్రాన్ని వేదికగా చేసుకుని యువత జీవి తంలో స్థిరపడాలన్నారు. ఈ పోటీల్లో విజేతను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా సుధాకర్, అనిత, నయాబేగం వ్యవహరించారు.

క్రీస్తుజ్యోతి కళాశాల విద్యార్థులతో ఫాదర్ విజయపాల్‌రెడ్డి

జనగామలో పోలీసుల ముమ్మర తనిఖీలు

జనగామ రైల్వే స్టేషన్ వద్ద సూచనలిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, జనవరి 9 : జనగామ పట్టణంలోని రైల్వే స్టేషన్‌తో పాటు సమీపం లోని పలు వ్యాపార, వాణిజ్య సముదాయా ల్లో ఏసీపీ కే దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మం గళవారం ముమ్మర తనిఖీలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ స బ్ డివిజన్ పరిధిలో గం జాయి రవాణా, విక్రయాల ను అడ్డుకునేందుకు వి స్తృ త తనిఖీలు నిర్వహించిన ట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హె చ్చరించారు. అనుమానితులు కనిపిస్తే పోలీ సులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో అ ర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్సైలు జీ అరుణ్, సృజన్, తిరుపతితోపాటు నర్మెట, తరిగొప్పు ల, బచ్చన్నపేట పోలీసులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

మంత్రి సురేఖను సత్కరిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

జనగామ చౌరస్తా, జనవరి 9 : రాష్ట్ర దే వాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖల మం త్రి కొండా సురేఖను మంగళవారం టీఎన్జీ వోస్ జిల్లా నాయకులు హైదరాబాద్‌లో మ ర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అ ధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెం డెల శ్రీనివాస్ నేతృత్వంలో మంత్రిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షే మ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో టీఎన్జీవోస్ జిల్లా నాయకులు హఫీ జ్, చింత రామనర్సయ్య, సాంబారి నాగా ర్జున్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగి అదృశ్యం

యాదయ్య (ఫైల్)

బచ్చన్నపేట, జనవరి 9 : మం డలంలోని క ట్కూర్ గ్రామ పంచాయతీలో నాన్ మల్టీపర్పస్ వర్కర్‌గా పని చే స్తున్న తుడుం యాదయ్య(60) అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలి పారు. మంగళవారం వారు మాట్లాడుతూ సోమవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లిన యాదయ్య ఇంత వరకు ఇంటికి తిరిగి రాలేదన్నారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. వివరా లు తెలిసిన వారు గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వాలని కోరారు.

'గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : శివునిప ల్లిలో అసంపూర్తిగా ఉన్న గిరిజన ఆశ్రమ పా ఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి కోరారు. ఈ మేరకు మంగళవా రం గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారి (డీ టీడీవో) ప్రేమకళకు వినతిపత్రం అందించా రు. చిరంజీవి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. నిధులు సరిపోవడం లేదని కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశారని చెప్పారు. ఇప్పటికైనా పనులు త్వరగా పూర్తి చేయాలని డీటీడీ వోను కోరగా వచ్చే విద్యా సంవత్సరం వరకు ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని చిరంజీవి తెలిపారు.

కలెక్టర్‌కు అయోధ్య రాముడి అక్షింతలు అందజేత

పాలకుర్తి : హత్యతండాలో అక్షింతల పంపిణీ చేస్తున్న చంద్రమౌళి రాజయోగి

జనగామ చౌరస్తా, జనవరి 9 : అయోధ్యలోని రామమందిరం నుం చి నుంచి జనగామకు చేరుకున్న అ క్షింతలను ఇంటింటికీ పంపిణీ చేస్తు న్న రామభక్తులు మంగళవారం కలె క్టర్ సీహెచ్ శివలింగయ్యకు అందజే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ప్రజలు సుభిక్షం గా సుఖ సంతోషాలతో జీవించాల ని, ఇం దుకు శ్రీరాముడి ఆశీర్వాదం ఉండా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు రామకృష్ణ, నర్సింహారావు, శ్రీనివాస్, రాజే శ్వర్, హనుమంతరావు, మధు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట, జనవరి 9 : అయోధ్య రామమందిరం నుంచి పంపిన అంక్షితలను మంగళవారం మండలం లోని ఆలింపూర్‌లో ఇంటింటా పంపిణీ చేశారు. హను మాన్ ఆలయం నుంచి బీసీ కాలనీ, ఎస్సీకాలనీ, ముది రాజ్ కాలనీ, బొడ్రాయి, జంగాల కాలనీలో ఆలయ పూజారి మహంకాళి సత్యనారాయణ, సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ఎండీ మసూద్ నేతృత్వంలో ప్రజ లకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్ విద్యాసాగర్, సీపీఎం నాయకులు బంటు పాండు, మాజీ ఉపసర్పం చులు గంట తిరుపతిరెడ్డి, మామిడాల అంబదాసు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : అయోధ్యలోని రామమందిరం నుంచి పంపిన అక్షింతలను మండలంలోని మల్లంపెల్లి, హత్య తండాలో మంగళవారం సద్గురు డాక్టర్ సెలువోజు చం ద్రమౌళిరాజయోగి ఇంటింటా పంపిణీ చేశారు. ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శ్రీరాముడి చిత్రపటాలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ మహేందర్‌నాయక్, గర్వందుల మల్లేశ్‌గౌడ్, కొనికటి కొమురయ్య, బానోత్ లక్ష్మణ్, నెహ్రూ, గుగు లోత్ బాలాజీస్వామి, లావుడ్యా గిరిధర్ పాల్గొన్నారు.

జీడికల్ ఆలయంలో పూజలు చేస్తున్న గణేశ్ దంపతులు

జీడికల్ ఆలయాన్ని దర్శించుకున్న సీఎస్ పీఏ

లింగాలఘనపురం, జనవరి 9: ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరొందిన జీడికల్ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని మంగ ళవారం సీఎస్ శాంతికుమారి పీఏ గణేశ్-జ్యోతికుమారి దంపతులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివా రికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినయలత, ఆర్ఐ రాకేశ్‌కుమార్, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, భార్గవాచా ర్యులు ఆలయ సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం తదిత రులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలా ల్లోని పలు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ హుస్సేన్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని 132/33 కేవీ విద్యుత్ కేంద్రంలో అత్యవసర మరమ్మతులు చేపడుతున్నందున ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేస్తామన్నారు. తాటికొండ, నమిలిగొండ, చిల్పూరు, ఫత్తేపూర్, మల్కాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల, తిమ్మంపేట గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహ కరించాలని ఆయన కోరారు.

చలాన్ల రాయితీని వినియోగించుకోవాలి : సీఐ

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 9 : ట్రాఫిక్ చలాన్లపై ప్రభుత్వం ప్రకటిం చిన రాయితీ గడువు నేటితో ముగుస్తుందని సీఐ సట్ల రాజు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ప్రక టించిన రాయితీని వాహనదారులు వినియోగించుకుని పెండింగ్ చలాన్లు చెల్లించాలని కోరారు. ద్విచక్రవాహనాలపై 80శాతం, నాలుగు చక్రాల వాహనాలపై 60శాతం రాయితీతో చలాన్లు చెల్లించడానికి బుధ వారంతో గడువు ముగుస్తుందన్నారు.

బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : అజాగ్రత్తగా బస్సు నడుపుతూ ప్రయా ణికురాలు గాయపడేందుకు కారణమైన డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సీఐ సట్ల రాజు తెలిపారు. మంగళ వారం హనుమకొండ నుంచి పాలకుర్తికి వెళ్తున్న టీఎస్ 03 యూబీ 2666 నంబరు గల ఆర్టీసీ(అద్దె) బస్సులో శివునిపల్లికి చెందిన జీ నాగ రాణి బమ్మెరకు వెళ్తున్నది. ఈ నేపథ్యంలో డ్రైవర్ నార్లగిరి వినయ్ బస్సును అజాగ్రత్తగా నడుపుతూ ఒక్కసారిగా బ్రేకులు వేశాడు. ఈ ఘట నలో నాగరాణి బస్సులో నుంచి కిందపడి గాయపడింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించి, డ్రైవ ర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజు తెలిపారు.

నాబార్డు సహకారంతో చేపల పెంపకం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : నాబార్డు సహకారంతో మారి సంస్థ ద్వారా మండలంలోని తాటికొండలో చేపట్టిన చేపల పెంపకాన్ని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. నాబార్డు ఏజీ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి మండ లాలకు చెందిన 240 మంది రైతులకు చేపల పెంపకంపై శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్రాంచి మేనేజర్లు సురేశ్, సాయబర్, రాజ య్య, రామిశెట్టి మురళి, మారపాక వెంకటస్వామి, బొంకూరి యాద గిరి, నారబోయిన శ్రీనివాస్, మారపాక సంపత్, బీ రాజు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

బచ్చన్నపేట, జనవరి 9 : అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు, జేసీబీని సీజ్ చేసినట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి ఎలాంటి అను మతులు లేకుండా ఎద్దుగూడెం సమీపం నుంచి మట్టి తరలిస్తున్న ట్రాక్ట ర్లు, జేసీబీని ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో గుర్తించారు. వీటిని తహసీల్దార్‌కు అప్పగించగా, వాటిని సీజ్ చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీని యర్ అసిస్టెంట్ సుమన్, ఆర్ఐ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరస్వామి ఆలయ హుండీల లెక్కింపు

హుండీల్లోని కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

బచ్చన్నపేట, జనవరి 9 : కొడవ టూరు సిద్ధేశ్వర స్వామి ఆలయ హుం డీల్లో భక్తు లు సమర్పించిన కానుకలను మం గళవారం లెక్కిం చారు. ఆలయ ఈ వో చిందం వంశీ నేతృత్వంలో నిర్వ హించిన లెక్కిం పులో రూ.4,05,538 ఆదాయం సమకూరిందని తెలిపారు. హుండీ లెక్కింపులో ప్రత్యేకాధికారిగా సుమతి హాజరు కాగా ఆలయ ప్రధాన పూజారి ఓం నమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివు డు, సంగ మేశ్వర్, సిబ్బంది చల్లా రాజేందర్‌రెడ్డి, మధు, భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాం త్‌రెడ్డితోపాటు శ్రీలక్ష్మీ వెంకటసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

జీడి ప్రసాద్‌ను పరామర్శిస్తున్న కడియం కావ్య

కడియం యువసేన మండల అధ్యక్షుడికి పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 9 : కడియం యువసేన మండల అధ్య క్షుడు జీడి ప్రసాద్‌ను కడియం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య దంపతులు మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన జీడి ప్రసాద్ ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న కడియం కావ్య దంపతులు ఆ యనను కలిసి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీడి రమేశ్, తెల్లాకుల రామకృష్ణ, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, చిల్పూరు, జఫర్‌గఢ్, ధర్మసాగర్ మండలాల అధ్య క్షులు ఇల్లందుల విజయ్, యాట అశోక్, హఫీజ్, కొర్ర వెంకటేశ్‌నాయక్, ఇల్లందుల హరిబాబు, ఇల్లందుల రాజు, రవి, జోసఫ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాలఘనపురం, జనవరి 9 : మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన మబ్బు శంకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సమా చారం తెలుసుకున్న జనగామ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనే యులు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా వారికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.